# డీఎస్సీ – 1996

## ఎస్‌జీటీ ప్రీవియస్ పేపర్

**1.** గణితంలో ఇంటి పని ఆవశ్యకత

1) తరగతి పనిలో తర్ఫీదు ఇచ్చి, సమస్యలను సాధించడంలో నైపుణ్యం కలగజేయడం

2) రాతలో నైపుణ్యాన్ని కలిగించడం

3) ఇంటివద్ద తీరిక సమయం వృథా చేయడం

4) ఏదీకాదు

**2.** భారతదేశంలో ఒక ఎకరంలో లభించే వ్యవసాయ ఉత్పత్తులు తక్కువగా ఉండటానికి ముఖ్యకారణం-

1) చాలినంత ధనం సమకూర్చుకోలేకపోవడం 2) పురాతన పనిముట్లు వాడటం

3) ప్రతిభ ఉన్న కూలీలు లేకపోవడం 4) కమతాలు చిన్నవిగా ఉండటం

**3.** ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమికోన్నత పాఠశాలలో విజ్ఞాన శాస్త్రాన్ని బోధించడానికి అనుసరించే పద్ధతి

1) E.V.S. పద్ధతి

2) సామాన్య పద్ధతి

3) భౌతిక, రసాయన శాస్త్రాలు

4) భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వృక్ష శాస్త్రం, జంతు శాస్త్రం విభాగాలుగా సైన్సు బోధించడం

**4.** $2x + 3 < 11$ అయితే x విలువ దేని కంటే తక్కువ?

1) 5 2) 4 3) 7 4) 8

**5.** ఖండాలకు పశ్చిమ అంచుల్లో 30° - 40° ఉత్తర అక్షాంశం, 30° - 40° దక్షిణ అక్షాంశాల వరకు వ్యాపించి ఉన్న ప్రాంతాలు -

1) రుతుపవన భూములు 2) ఉష్ణ ఎడారులు

3) గడ్డిమైదానాలు 4) మధ్యధరా భూములు

**6.** మగ కప్పను ఏ లక్షణంతో గుర్తించవచ్చు?

1) పొట్టిమెడ 2) ధ్వని సంచులు 3) నున్నటి చర్మం 4) పొడవైన కాళ్లు

**7.** సూచిక భిన్నం 1/50,000 అయితే 1 సెం.మీ. =

1) 5 కి.మీ. 2) 50 కి.మీ. 3) 0.5 కి.మీ. 4) 5 సెం.మీ.

**8.** గణితంలో సున్నా మార్కులు వచ్చిన ఒక విద్యార్థి తాను గణితంలో తప్పడానికి కారణం పాఠశాలలో గణితబోధన సరిగా లేదని చెప్పాడు. ఈ రక్షకతంత్రం

1) విస్థాపనం 2) స్వైర కల్పన 3) తాదాత్మీకరణం 4) హేతుకీకరణం

**9.** ఆంధ్రప్రదేశ్ ద్వారా ప్రవహిస్తున్న నదులు

1) కృష్ణా, గోదావరి, పెన్నా 2) బ్రహ్మపుత్ర, యమున, నర్మద

3) కృష్ణా, గంగ 4) ఏదీకాదు

**10.** విద్యామనోవైజ్ఞానిక శాస్త్రంలో ప్రక్షేపణం ఒక -

1) చేతనాత్మక విధానం 2) అచేతనా విధానం

3) ఉపచేతనా విధానం 4) ఏదీకాదు

**11.** చేపలో శ్వాసక్రియ అనే పాఠ్యాంశాన్ని బోధించడానికి అత్యున్నతమైన బోధనా పద్ధతి-

1) చేప 2) శ్వాసక్రియ విధానాన్ని చూపడం

3) ఎక్వేరియం 4) చేప విధానం

**12.** వందేమాతరం గీతాన్ని ఎవరు?

1) బకించంద్ర చటర్జీ

2) రవీంద్రనాథ్ ఠాగూర్

3) ఇక్బాల్

4) అరుణా అసఫ్ అలీ

**13.** లీపు సంవత్సరంలోని రోజులు -

1) $365\frac{1}{2}$ 2) 365 3) 366 4) 363

**14.** ఒక విద్యార్థి 7వ తరగతి గణితంలో వెనుకబడి ఉంటే గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా అతడిలో గణిత సామర్థ్యాన్ని పెంపొందించడానికి మీరు ఏ పద్ధతి పాటిస్తారు?

1) ఎక్కాలు నేర్చుకునేంత వరకు అతడిని గణితాన్ని చదువనీయరాదు.

2) గణితంలో ఇంటి పనిని ఎక్కువగా ఇవ్వడం

3) ఎక్కాల పట్టికను ఎల్లప్పుడూ అతడి వద్దే ఉంచడం

4) నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను గణిత శాస్త్రం ద్వారా సాధించడానికి తర్ఫీదు ఇవ్వడం

**15.** విద్యుత్ వలయంలో వాడే ——⩘⩘⩘—— సంకేతం తెలియజేస్తుంది.

1) విద్యుత్ నిరోధం 2) రియోస్టాట్ 3) ఫ్యూజ్ 4) ఎలక్ట్రిక్ బల్బ్

**16.** మానవుడి శుక్రకణంలో క్రోమోజోముల సంఖ్య

1) 22 2) 23 3) 24 4) 20

**17.** $a = 2, b = 3, c = -1$ అయితే $a^3 + b^3 + c^3 - 3abc$ సమాసం విలువ-

1) 38 2) −38 3) −16 4) 18

**18.** గడ్డి భూముల ఆవరణ వ్యవస్థలో ఉండే నాలుగు జీవులను కింద ఇచ్చారు. వీటిలో ద్వితీయ వినియోగదారుడిని గుర్తించండి.



1) పాము 2) మొక్కలు 3) కీటకం 4) కప్ప

**19.** 28 సెం.మీ. వ్యాసం ఉన్న అర్ధ వృత్తం పరిధి-

1) 62 సెం.మీ. 2) 76 సెం.మీ. 3) 72 సెం.మీ. 4) 44 సెం.మీ.

**20.** నిర్జల ఘటంలో ధనధ్రువంగా పనిచేసే భాగాన్ని పటంలో సూచించిన నంబరు ఆధారంగా గుర్తించండి.



1) 4 2) 3

3) 2 4) 1

**21.** ఉపాధ్యాయ శిక్షణ పొందే ఉపాధ్యాయుడు తన బోధనా నైపుణ్యాన్ని దేని ద్వారా మెరుగుపరచుకుంటాడు?

1) తన తోటి విద్యార్థుల బోధనను పరిశీలించడం

2) Micro Teaching

3) పాఠ్య పథకాన్ని తయారు చేయడం

4) బోధనోపకరణాన్ని తయారుచేయడం

**22.** గ్రీనిచ్ స్థానిక కాలం రాత్రి 12 - 00 గంటలు అయినప్పుడు మనదేశంలో సమయం ఎంత అవుతుంది?

1) ఉదయం 5 - 30 గంటలు

2) సాయంత్రం 5 - 30 గంటలు

3) ఉదయం 5 - 00 గంటలు

4) సాయంత్రం 5 - 00 గంటలు

**23.** సమాంతర రేఖలు గీయడానికి విద్యార్థులకు మీరు సూచించే గణిత పరికరం-

1) కోణమానిని 2) స్కేలు 3) మూలమట్టం 4) వృత్తలేఖిని

www.eenadupratibha.net

**24.** 'డిస్కవరీ ఆఫ్ ఇండియా' అనే పుస్తకాన్ని ఎవరు రచించారు? .

1) సరోజినీ నాయుడు 2) జవహర్‌లాల్ నెహ్రూ
3) ఇందిరాగాంధీ 4) రవీంద్రనాథ్ ఠాగూర్

**25.** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్. ఏ రోజున మరణించారు?

1) 17-1-95 2) 18-1-96 3) 17-1-96 4) 28-1-95

**26.** కిందివాటిలో అభ్యసన లబ్ధం కానిది-

1) వైఖరులు 2) భావనలు 3) పరిపక్వం 4) నైపుణ్యం

**27.** ఒక విద్యార్థి తన చేతిరాతను అభ్యసనం ద్వారా మెరుగుపరచుకున్నాడు. దానిలో ఇమిడి ఉండే అభ్యసనా సిద్ధాంతం -

1) కార్యసాధన 2) యత్న-దోష 3) నిబంధనం 4) అంతరదృష్టి

**28.** ఒక అవగాహన లక్ష్యంలోని స్పష్టీకరణ -

1) నమూనాలు తయారుచేయడం 2) విచక్షణ చేయడం
3) ఫలితం చెప్పడం 4) జ్ఞప్తికి తెచ్చుకోవడం

**29.** 'చేయడం ద్వారా అభ్యసనం', 'ఆచరణ ద్వారా అభ్యసనం' అనేవి దేని రెండు సూత్రాలు?

1) హ్యూరిస్టిక్ పద్ధతి 2) ప్రకల్పనా పద్ధతి
3) ఉపన్యాస పద్ధతి 4) కార్యక్రమయుత పద్ధతి

**30.** 'జై జవాన్ జై కిసాన్' అనే నినాదం ఎవరిది?

1) చరణ్‌సింగ్ 2) రాజీవ్‌గాంధీ 3) సుభాష్‌చంద్రబోస్ 4) లాల్‌బహదూర్ శాస్త్రి

**31.** భారతదేశంలో దక్షిణ దిగ్భాగంలో చివరగా ఉండే పర్వత శ్రేణులు

1) కార్థమాం పర్వతాలు 2) నీలగిరి పర్వతాలు
3) నల్లమల పర్వతాలు 4) అన్నామలై పర్వతాలు

**32.** సంఘర్షణ దేని నుంచి వస్తుంది?

1) ఒత్తిడి 2) అహం 3) కుంఠనం 4) వైఖరి

**33.** ప్రజ్ఞాలబ్ధి

1) $\frac{CA}{MA} = 100$ 2) $\frac{CA}{MA} \times 100$ 3) $\frac{MA}{CA} \times 100$ 4) $\frac{MA}{CA} \div 100$

**34.** ఎల్లోరాలోని కైలాసనాథ దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?

1) కళ్యాణి చాళుక్యులు 2) వేంగి చాళుక్యులు 3) రాష్ట్రకూటులు 4) కాకతీయులు

**35.** హైడ్రోజన్ వాయువు తయారీని చూపే పక్క పటంలోని తప్పును గుర్తించండి.



1) థిసిల్ గరాటు Dil HC*l*, జింక్ ముక్కలు మిశ్రమంలో మునిగి ఉండకపోవడం
2) వాయువాహక నాళం నీటిలో మునిగి ఉండటం
3) వాయువాహక నాళం నీటిలో Dil HC*l* లో మునిగి ఉండకపోవడం
4) ఏదీకాదు

**36.** అమీబిక్ విరోచనాలను కలిగించేది

1) బ్యాక్టీరియా 2) వైరస్ 3) ప్రోటోజోవా 4) ఫంగస్

**37.** $A = a + b + c$; $B = a - b + c$; $C = a + b - c$ అయితే $A - (B - C)$

1) $a + 3b - c$ 2) $a - 3b + c$ 3) $a + 3b + c$ 4) $a - 3b - c$

**38.** మూర్తిమత్వ వికాసంలో ప్రధానపాత్ర వహించేది ఏది?

1) థైరాయిడ్ గ్రంథి 2) పిట్యూటరీ గ్రంథి 3) ఎడ్రినల్ గ్రంథి 4) పీనియల్ గ్రంథి

**39.** సమస్యా సాధనలో అంత్యమార్గాల సహసంబంధాన్ని ఆకస్మికంగా కనిపెట్టడాన్ని సాధారణంగా ఏమంటారు?

1) ప్రత్యక్షం 2) అంతర్యుద్ధి 3) ప్రాకల్పిక 4) అంతర్‌దృష్టి

**40.** పక్కపటంలో గీతలు గీసిన భాగం వైశాల్యం

1) 116 చ.సెం.మీ.

2) 40 చ.సెం.మీ.

3) 124 చ.సెం.మీ.

4) 100 చ.సెం.మీ.




**41.** కిందివాటిలో స్థానభ్రంశాన్ని సూచించేది ఏది?

1) $AgNO_3 + NaCl \rightarrow AgCl \downarrow + NaNO_3$ 2) $CuSO_4 + Fe \rightarrow FeSO_4 + Cu$

3) $Zn + 2\,HCl \rightarrow ZnCl_2 + H_2 \uparrow$ 4) $CaCO_3 \rightarrow CaO + CO_2 \uparrow$

**42.** ఒక మొక్కలో ఆకులు లేత పసుపు రంగుకు మారాయి. ఆకులు ముడతలు పడి వాటి అంచులు ఎండిపోయాయి. ఈ స్థితి దానిలో దేని లోపం వల్ల కలిగింది?

1) పొటాషియం 2) నైట్రోజన్ 3) ఫాస్ఫరస్ 4) మెగ్నీషియం

**43.** 'రాజ తరంగణి' అనే చారిత్రక గ్రంథాన్ని ఎవరు రచించారు?

1) అమోఘవర్షుడు 2) కల్హణుడు 3) బిల్హణుడు 4) జాయప సేనాని

**44.** లోప నివారణ బోధన అంటే ఏమిటి?

1) విద్యార్థిలోని ప్రతిభ, లోపాలను గుర్తించి లోపాలను నూతన విధానాల ద్వారా తొలగించడం

2) లోపాన్ని నివారించడానికి పాఠాలు తిరిగి బోధించడం

3) భౌతిక, మానసిక లోపాలను కనుక్కుని వాటిని తొలగించడానికి టూల్స్‌ను ఇవ్వడం

4) ఏదీకాదు

**45.** సర్కారియా కమిషన్ పరిశీలించిన విషయం

1) జైళ్లలోని పరిస్థితులు 2) విద్య

3) కేంద్ర, రాష్ట్ర సంబంధాలు 4) వెనుకబడిన వర్గాల అభ్యున్నతి పథం

**46.** విద్యార్థులకు దేన్ని అనుమతించడం ద్వారా వారిలో విజ్ఞాన దృక్పథాన్ని పెంపొందించవచ్చు?

1) క్షేత్ర పర్యటన 2) ప్రయోగశాలలను నిర్వహించడం

3) పుస్తకాలు చదవటానికి 4) విజ్ఞాన ప్రదర్శన సందర్శనకు

**47.** Land of Five Rivers అని ఏ ప్రదేశాన్ని పిలుస్తారు?

1) పంజాబ్ 2) పశ్చిమ బెంగాల్ 3) కాశ్మీర్ 4) మధ్యప్రదేశ్

**48.** స్కిన్నర్ బాక్సు దేనికి ఉపయోగపడుతుంది?

1) చలన కౌశల అభ్యసనానికి 2) శాబ్దిక అభ్యసనానికి

3) సమస్యా సాధనకు 4) ఆకస్మిక అభ్యసనానికి

**49.** 'అందని ద్రాక్ష పళ్లు పుల్లన' అనే సర్దుబాటు క్రమం

1) పరిహారం 2) హేతుకీకరణం 3) దమనం 4) ప్రతిగమనం

**50.** భారతదేశంలో ఉపగ్రహాలను ఎక్కడి నుంచి ప్రయోగిస్తారు?

1) హైదరాబాద్ 2) శ్రీహరికోట 3) బెంగళూరు 4) కటక్

www.eenadupratibha.net

**51.** కిందివాటిలో వినియోగ లక్ష్యం స్పష్టీకరణ-

1) ఉదాహరణలు ఇవ్వడం 2) సమాచారం తెలపడం

3) సంబంధాలను తెలపడం 4) పుస్తకాలను పఠించడం

**52.** కాండ్లా రేవు పట్టణం ఉండే ప్రదేశం-

1) గుజరాత్ 2) కేరళ 3) మహారాష్ట్ర 4) గోవా

**53.** స్వేచ్ఛాయుత సమాధానాలు కోరే ప్రశ్నలకు ఉదాహరణ-

1) పూరక ప్రశ్నలు 2) సరైన సమాధానాలు ఎన్నుకునే ప్రశ్నలు

3) విషయనిష్ఠ ప్రశ్నలు 4) పరిమిత జవాబు ప్రశ్నలు

**54.** కిందివాటిలో U.N.O. సాధించిన వాటిలో అత్యంత ముఖ్యమైంది

1) నిరక్షరాస్యతను నిర్మూలించడం 2) పేదరిక నిర్మూలన

3) అణు నిరాయుధీకరణ చేయడం 4) మానవ హక్కుల ప్రకటన

**55.** చొక్కా కాలర్లపై మురికిని సమర్థంగా తొలగించడానికి వాడే పరికరం-

1) తోమే బ్రష్‌లు 2) స్ట్రక్చర్ వాషర్ 3) డ్రాయింగ్ రాడ్ 4) రుద్దుడు బల్ల

**56.** పటంలో బాణం గుర్తు దేన్ని సూచిస్తుంది?



1) కన్ను 2) యాంటెన్నా

3) మెదడు 4) వెంట్రుకలు

**57.** త్రిభుజంలోని కోణాలు $(x + 1)^\circ, (x + 2)^\circ, (x + 3)^\circ$ అయితే x ?

1) $60^\circ$ 2) $59^\circ$ 3) $58^\circ$ 4) $48^\circ$

**58.** ద్వికారక సిద్ధాంతంలో రెండు కారకాలు ఉంటాయి. ఒకటి సామాన్య రకం అయితే రెండోది.

1) సాంఖ్యక శాస్త్రం 2) ప్రామాణిక కారకం

3) స్వభావసిద్ధ కారకం 4) నిర్దిష్ట కారకం

**59.** రోషాక్ సిరామరకల పరీక్ష ఒక

1) ప్రజ్ఞా పరీక్ష 2) ప్రక్షేపక పరీక్ష 3) విశ్లేషణ పరీక్ష 4) ఏదీకాదు

**60.** మొదటి గాంధీ శాంతి బహుమతిని 1996లో ఎవరికి ప్రదానం చేశారు?

1) జులియస్ నైరేరే 2) ఆంగ్‌సాన్ సూకీ

3) నెల్సన్ మండేలా 4) యాసర్ అరాఫత్

**61.** స్మృతి ముఖ్య లక్షణం -

1) పునఃస్మరణ 2) గుర్తింపు 3) నిలుపుదల 4) స్థిరీకరణ

**62.** అచిత్తు, అహం, అధ్యహాలను సూచించినదెవరు?

1) వెష్లర్ 2) ఫ్రాయిడ్ 3) లెనిన్ 4) ఆల్‌పోర్ట్

**63.** $(a + b)(a - b)(a^2 + b^2)$

1) $a^2 - b^2$ 2) $a^4 + b^4$ 3) $a^4 - b^4$ 4) $a^6 - b^6$

**64.** కిందివాటిలో నాలుగు గదుల జీర్ణాశయం దేనిలో ఉంటుంది?

1) కుందేలు 2) ఆవు 3) మానవుడు 4) చేప

**65.** సల్ఫ్యూరిక్ ఆమ్లంలో మూలకాలు

1) హైడ్రోజన్, సల్ఫర్, ఆక్సిజన్ 2) హైడ్రోజన్, నైట్రోజన్, ఆక్సిజన్

3) హైడ్రోజన్, క్లోరిన్ 4) ఆక్సిజన్, క్లోరిన్, నైట్రోజన్

www.eenadupratibha.net
www.eenadupratibha.net

**66.** మానవుడి అవసరాన్ని తృప్తికలిగించే సేవలను ఏమంటారు?

1) వస్తువులు 2) ఉచిత వస్తువులు 3) ఆర్థిక వస్తువులు 4) అత్యవసర వస్తువులు

**67.** గణిత ఉపాధ్యాయుడి ఒక ముఖ్య లక్షణం-

1) గణితం యొక్క ఉద్దేశ్యాలు, లక్ష్యాలు, జ్ఞానాలను కలిగి ఉండాలి.

2) విద్యార్థుల మానసిక స్థితిని తెలుసుకోవాలి.

3) విద్యార్థి లోపాలను సరిదిద్దడానికి తల్లిదండ్రులను సంప్రదించాలి

4) ఓర్పు, హేతువాద దృక్పథం కలిగి ఉండాలి

**68.** పొదుపు స్కోరు దేన్ని కొలవడానికి ఉపయోగపడుతుంది?

1) పునఃస్మరణ 2) పునరభ్యసనం 3) గుర్తు పెట్టుకోవడం 4) ప్రజ్ఞ

**69.** సాంఘికశాస్త్ర విషయాలను నిర్వహించేటప్పుడు కిందివాటిలో ఏ పద్ధతిని అనుసరించాలి?

1) వర్ణన 2) వనరుల పద్ధతి 3) యూనిట్ పద్ధతి 4) పైవేవీకావు

**70.** త్రిపీఠకాలు అనే పవిత్ర గ్రంథం ఏ మతానికి చెందింది?

1) జైనమతం 2) బౌద్ధమతం 3) హిందూమతం 4) ఏదీకాదు

**71.** స్వతంత్ర భారతదేశానికి మొదటి గవర్నర్ జనరల్-

1) లార్డ్ మౌంట్‌బాటన్ 2) సి. రాజగోపాలాచారి

3) జాకీర్ హుస్సేన్ 4) లాల్‌బహదూర్‌శాస్త్రి

**72.** ఐక్యరాజ్యసమితి (యూఎన్ఓ) ఎప్పుడు ఆవిర్భవించింది?

1) 1946 2) 1945 3) 1950 4) 1947

**73.** బీజగణితం ముఖ్య లక్షణం -

1) మౌఖిక ప్రశ్నలను బీజగణిత భాషలోకి అనువాదం చేసే సామర్థ్యం కలిగి ఉండాలి.

2) గ్రాఫ్ సరిగా గీసే సామర్థ్యం కలిగి ఉండాలి.

3) సమస్యలను సాధించే సామర్థ్యం కలిగి ఉండాలి.

4) నాలుగు పరికర్మలు చేసే సామర్థ్యం కలిగి ఉండాలి.

**74.** మన దేశ పటంలో రాజధాని నగరాన్ని చూపే సరైన సమాధానాన్ని గుర్తించండి.

1) 3

2) 2

3) 4

4) 1



**75.** కిందివాటిలో ఏకదళ బీజ మొక్క

1) వరి 2) చింత 3) చిక్కుడు 4) శనగ

**76.** 15 రాశుల సరాసరి 12; 25 రాశుల సరాసరి 20 అయితే 40 రాశుల సరాసరి ఎంత?

1) 12 2) 32 3) 8 4) 17

**77.** బోరింగ్ పంపు ఏ రకం తులాదండానికి ఉదాహరణ?

1) 1 2) 2 3) 3 4) 4

**78.** జాన్ పియాజే అధ్యయనాలు దేనిపై కేంద్రీకృతమయ్యాయి?

1) ప్రత్యక్ష అనుభవ అభివృద్ధి 2) సంజ్ఞానాత్మక అభివృద్ధి

3) మూర్తిమత్వ అభివృద్ధి 4) సాంఘిక అభివృద్ధి

www.eenadupratibha.net

**79.** వ్యక్తిపూజ ప్రవర్తనను ఏ దశలో చూపవచ్చు?

1) బాల్య దశ 2) కౌమార దశ 3) వయోజన దశ 4) ఏదీకాదు

**80.** ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు?

1) ప్రభాశంకర్ మిశ్రా 2) కోకా సుబ్బారావు 3) అన్వర్ అలీ 4) ప్రభాకర్ శర్మ

**81.** సాంఘిక సంస్కర్తల పాఠాన్ని బోధించేటప్పుడు తరగతిలో మీరు ఏ పద్ధతిని ఉపయోగిస్తారు?

1) బయోగ్రాఫిక్ పద్ధతి 2) చర్చా పద్ధతి

3) ఉపన్యాస పద్ధతి 4) కథా పద్ధతి

**82.** వాతావరణంలో సాపేక్ష ఆర్ద్రతను కొలిచే సాధనం-

1) హైడ్రోమీటర్ 2) హైగ్రోమీటర్ 3) లాక్టోమీటర్ 4) మానోమీటర్

**83.** ప్రపంచ పవనాలు-

1) నిరంతరంగా ఒక నిర్దిష్టమైన దిశలో వీస్తాయి

2) తక్కువ ప్రదేశంలో మాత్రమే వీస్తాయి

3) నిరంతరం ఒక ప్రత్యేకమైన దిశలో అధిక పీడన ప్రాంతం నుంచి అల్ప పీడన ప్రాంతం వైపు వీస్తాయి

4) తుపాన్ల రూపంలో వీస్తాయి

**84.** సంఖ్యా పద్ధతిలో నాలుగు పరికర్మలను బోధించడానికి మంచి పద్ధతి

1) గ్రాఫ్ 2) సంఖ్యా పద్ధతి 3) చిత్రాలను గీయడం 4) అన్వేషణ

**85.** పగలు సూర్యుడి వేడిమి నుంచి, రాత్రులు భూమి ఉపరితలాన్ని వెచ్చగా ఉంచడానికి వాతావరణంలోని ఏ పొర మనల్ని రక్షిస్తుంది?

1) ట్రోపో 2) స్ట్రాటో 3) ఐనో 4) ఎక్సో

**86.** రెండు సమతల దర్పణాల మధ్య కోణం $60^\circ$ అయినప్పుడు వాటితో ఏర్పడే ప్రతిబింబాలు సంఖ్య

1) 5 2) 3 3) 4 4) 2

**87.** పిల్లవాడి సాంఘిక స్వభావ వికాసం దేని వల్ల ప్రభావితమవుతుంది?

1) పరిపక్వత 2) అనువంశికత 3) పరిసరాలు 4) ప్రతిక్రియలు

**88.** భూకంపాల అధ్యయనానికి సంబంధించిన శాస్త్ర విభాగం -

1) సిస్మాలజీ 2) ఎంటమాలజీ

3) వైరాలజీ 4) మైక్రోలజీ

**89.** కిందివాటిలో కృత్యాధార పద్ధతికి మంచి ఉదాహరణ-

1) ప్రణాళిక పద్ధతి 2) సాంఘిక ఉద్గార పద్ధతి

3) పర్యవేక్ష అధ్యయన పద్ధతి 4) వనరుల పద్ధతి

**90.** గణితంలో కరిక్యులమ్ నిర్మాణానికి మంచి పద్ధతి

1) మనోవైజ్ఞానిక పద్ధతి 2) శీర్షిక పద్ధతి

3) సర్పిల పద్ధతి 4) కార్యక్రమయుత పద్ధతి

**91.** 1 మెట్రిక్ టన్ను =

1) 1000 కి.గ్రా. 2) 100 కి.గ్రా. 3) 10 కి.గ్రా. 4) 500 కి.గ్రా.

**92.** కౌశలం సంపాదన దేనిపై తప్పక ఆధారపడి ఉంటుంది?

1) అభ్యసనం 2) శిక్ష 3) అభ్యాసం 4) పరిపక్వత

**93.** 1995 ఆస్ట్రేలియా ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ మెన్స్ సింగిల్ టైటిల్ గ్రహీత

1) ఆండ్రీ అగస్సీ 2) పీట్ సంప్రాస్ 3) జిమ్ కొరియర్ 4) మోట్స్ పెరియస్

**94.** ఉత్తర అమెరికా వేటి మధ్య వ్యాపించి ఉంది?

1) 7° ఉత్తర అక్షాంశం నుంచి 83 ఉత్తర అక్షాంశం వరకు; 20° పశ్చిమ రేఖాంశం నుంచి 120° పశ్చిమ రేఖాంశం వరకు

2) 12° ఉత్తర అక్షాంశం నుంచి 55° ఉత్తర అక్షాంశం వరకు; 35° పశ్చిమ రేఖాంశం నుంచి 81° పశ్చిమ రేఖాంశం వరకు

3) 10° దక్షిణ అక్షాంశం నుంచి 80° ఉత్తర రేఖాంశం వరకు

4) ఏదీకాదు

**95.** మొగల్ సామ్రాజ్య కాలంలో ప్రసిద్ధి చెందిన కళను ఏమని పిలుస్తారు?

1) గాంధార శిల్పం 2) గౌతమ్ శిల్పం 3) ఇండియన్ పర్షియన్ శిల్పం 4) ఏదీకాదు

**96.** త్రిభుజంలోని అంతరకోణ ద్విదారక రేఖల మిళిత బిందువు-

1) గురుత్వ కేంద్రం 2) లంబకేంద్రం 3) అంతర కేంద్రం 4) పరివృత్త కేంద్రం

**97.** గుడిలో వేలాడే గంటను కొట్టినప్పుడు కలిగే చలనం

1) కంపన చలనం 2) ఆవర్తన చలనం 3) అంతర కేంద్రం 4) ఏదీకాదు

**98.** 50 - 69 ప్రజ్ఞ ఉన్నవారు?

1) అల్ప బుద్ధులు 2) మూఢులు 3) బుద్ధిహీనులు 4) సగటు ప్రజ్ఞ ఉన్నవారు

**99.** కార్ల్ పియర్సన్‌కు సంబంధించినవి-

1) కేంద్రీయ ప్రవృత్తి 2) క్రమ విచలనం 3) సహసంబంధం 4) అన్నీ

**100.** భారతదేశ రాష్ట్రపతిగా పోటీ చేయడానికి కావాల్సిన సంఖ్య

1) 12 2) 14 3) 11 4) 10

**101.** భారతదేశ రాష్ట్రపతిగా పోటీ చేయడానికి కావాల్సిన వయసు

1) 50 2) 40 3) 45 4) 35

**102.** M.K.S. పద్ధతిలో పొడవుకు ప్రమాణం తెలపమని ఉపాధ్యాయుడు విద్యార్థులను ప్రశ్నిస్తే, అతడు సాధించాల్సిన లక్ష్యం

1) జ్ఞానం 2) అవగాహన 3) నైపుణ్యం 4) వినియోగం

**103.** చార్టులు, గ్రాఫ్‌లు, పట్టికలను తయారుచేసే నియోజనం దేనికి సంబంధించింది?

1) దోష నివారణ నియోజనం 2) పునఃస్మరణ నియోజనాలు

3) సమృద్ధపరిచే నియోజనాలు 4) అధ్యయన నియోజనాలు

**104.** పార్లమెంటు ముఖ్య విధి-

1) భారత దేశాధ్యక్షుడిని ఎన్నుకోవడం 2) ప్రధానమంత్రి ఉత్తర్వులను పాటించడం

3) ప్రజల శ్రేయస్సు కోసం చట్టాలను తయారుచేయడం 4) రాబోయే ఎన్నికలకు ప్రజలను సిద్ధం చేయడం

**105.** కిందివాటిలో బహమనీ రాజ్య ముఖ్య పట్టణం-

1) బీజాపూర్ 2 బీదర్ 3) దౌలతాబాద్ 4) ఏదీకాదు

**106.** కిందివాటిలో త్రిభుజ నిర్మాణానికి ఏవి సరైన కొలతలు?

1) 3 cm, 4 cm, 5 cm 2) 1 cm, 2 cm, 6 cm 3) 60°, 40°, 80° 4) 60°, 120°, 180°

**107.** సూర్యుడికి అత్యంత సమీపంలో ఉన్న గ్రహం-

1) బుధుడు 2) శుక్రుడు 3) అంగారకుడు 4) బృహస్పతి

**108.** మనోవిజ్ఞానశాస్త్రంలో అతి పురాతనమైన పద్ధతి

1) పరిశీలన 2) ప్రయోగాత్మకత 3) పరిపృచ్ఛ 4) అంతఃపరీక్షణ

**109.** ఫలితాన్ని తెలుసుకోవడం

1) అభ్యసనాన్ని పెంపొందిస్తుంది 2) అభ్యసనాన్ని నిరోధిస్తుంది

3) అభ్యసనాన్ని తటస్థీకరిస్తుంది 4) ఏదీకాదు

**110.** 'ఆదాయం, వేతనాలు' అనే పాఠాన్ని మిమ్మల్ని బోధించమని కోరితే బాగా అవగాహనను కలిగించడానికి మీరు ఉపయోగించే బోధనోపకరణం ఏది?

1) సర్కిల్ గ్రాఫ్ 2) బార్ గ్రాఫ్ 3) లైన్ గ్రాఫ్ 4) ఫ్లానెల్ గ్రాఫ్

**111.** కిందివాటిలో ఏ దేశస్థులు అత్యధిక భాషలు మాట్లాడతారు? -

1) ఇటలీ 2) ఇండియా 3) జపాన్ 4) యునైటెడ్ కింగ్‌డమ్

**112.** నిజాం సంస్థానం భారతదేశంలో విలీనమైన తేది -

1) అక్టోబరు 3, 1953 2) నవంబరు 1, 1956

3) నవంబరు 1, 1948 4) ఏదీకాదు

**113.** వాలుబల్ల యంత్రలాభం అనే పాఠ్యాంశాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు కింద చూపిన పట్టికను నల్లబల్లపై గీశాడు.

| క్రమసంఖ్య | వాలుబల్ల పొడవు (L) | వాలు ఎత్తు (H) | వాలు బల్ల యంత్రలాభం |
|---|---|---|---|
| | | | |

ఆ పట్టిక నుంచి రాబట్టదలచిన అనుమతి

1) L/H వాలుబల్ల యంత్రలాభాన్ని తెలుపుతుంది

2) ఎత్తు పెరిగే కొద్దీ యంత్రలాభం పెరుగుతుంది

3) ఎత్తు తగ్గే కొద్దీ యంత్రలాభం తగ్గుతుంది

4) వాలుబల్ల పొడవు పెరిగే కొద్దీ యంత్రలాభం తగ్గుతుంది

**114.** ఊపిరితిత్తుల సంబంధ రోగాలను కలిగించేది

1) సముద్రపు గాలి 2) నీటి ఆవిరి 3) కలుషితమైన గాలి 4) మంచి గాలి

**115.** కిందివాటిలో సామ్యవాద లక్షణం కానిది-

1) దేశం నుంచి దారిద్ర్యాన్ని పారదోలడానికి ప్రయత్నం చేయడం

2) భారీ పరిశ్రమలను జాతీయం చేయడం

3) ధనికులకు, పేదవారికి మధ్య అంతరాలను తగ్గించడం

4) ప్రయివేటు ఆస్తులకు రక్షణ కల్పించడం కోసం హక్కులను ప్రసాదించడం

**116.** పది లక్షల సంఖ్యలోని స్థానాల సంఖ్య

1) 6 2) 2 3) 7 4) 5

**117.** రెండు వృత్త వ్యాసాలు 40, 7 అయితే వృత్త వైశాల్యాల నిష్పత్తి-

1) 16 : 49 2) 4 : 7 3) 16 : 7 4) 4 : 49

**118.** కింది రాష్ట్రాల్లో ఒడిస్సీ నృత్యానికి సంబంధించింది-

1) కేరళ 2) ఒరిస్సా 3) బీహార్ 4) తమిళనాడు

**119.** స్మృతిలో గత అనుభవాలు

1) గుర్తింపబడతాయి

2) పునఃస్మరణ చేయబడతాయి

3) గుర్తింపబడతాయి, పునఃస్మరణ చేయబడతాయి

4) తిరిగి క్రమపరచడం

**120.** A, B, C, D అనే నలుగురు ఉపాధ్యాయులు "వివిధ రకాల ఇళ్లు" అనే పాఠ్యాంశాన్ని వివిధ గ్రూపులకు సంబంధించిన విద్యార్థులకు వేర్వేరుగా కింది విధంగా బోధించాలి.

ఉపాధ్యాయుడు A వివిధ రకాల ఇళ్ల చిత్రాలను వస్త్రంపై గీశాడు.

ఉపాధ్యాయుడు B మట్టితో ఇళ్ల నమూనాలను తయారుచేశాడు.

ఉపాధ్యాయుడు C నమూనా ఇళ్లను సూచించే చార్టును తయారు చేశాడు.

ఉపాధ్యాయుడు D విద్యార్థులను గ్రామాల్లోకి తీసుకు వెళ్లి వివిధ రకాల ఇళ్లను చూపించాడు. వీరిలో ఉత్తమ ఉపాధ్యాయుడు ఎవరు?

1) A 2) B 3) C 4) D

**121.** సమకాలీన ప్రపంచాన్ని గుర్తించి విద్యార్థుల్లో అవగాహనను కలిగించడానికి తరగతి గదిలో మీరు అనుసరించే వ్యూహం-

1) వర్తమాన సంఘటనల గురించి వివరించడం 2) విద్యార్థులకు వాచక పుస్తకాలను పరిచయం చేయడం

3) విద్యార్థులకు చారిత్రక ప్రదేశాలను సందర్శించమనడం 4) పత్రికలను చదవమనడం

**122.** ప్రపంచంలో పొడవైన పర్వత శ్రేణులు-

1) హిమాలయాలు 2) ఆండీస్ పర్వతాలు 3) రాకీ పర్వతాలు 4) అల్పేసియన్ పర్వతాలు

**123.** రాజ్యసభ సమావేశాలకు అధ్యక్షత వహించేది ఎవరు?

1) ప్రధానమంత్రి 2) అధ్యక్షుడు 3) ఉపాధ్యక్షుడు 4) స్పీకర్

**124.** $1110_2$

1) 8 2) 10 3) 14 4) 6

**125.** పండ్ల రసాలను నిల్వ చేయడానికి వాడే రసాయనాలు-

1) పొటాషియం మెటా బైసల్ఫేట్ 2) సోడియం క్లోరైడ్

3) సల్ఫ్యూరిక్ ఆమ్లం 4) పొటాషియం అయోడైడ్

**126.** నిబంధనంలో ముఖ్యాంశం-

1) UCSను CS తో జతపరచడం 2) UCRను UR తో జతపరచడం

3) CSను CS తో జతపరచడం 4) CRను CR తో జతపరచడం

**127.** ఒక అంకె స్థాన విలువ పెరగడానికి అది-

1) ఎడమ వైపు జరగాలి 2) కుడివైపు జరగాలి

3) విలువ మారదు 4) విలువ మారుతుంది

**128.** జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ ఎక్కడ ఉంది?

1) హైదరాబాదు 2) మద్రాసు 3) బెంగళూరు 4) ముంబయి

**129.** ప్రపంచంలోని ఏకైక హిందూ రాజ్యం

1) శ్రీలంక 2) నేపాల్ 3) భూటాన్ 4) ఇండియా

**130.** ఒక ఉపాధ్యాయుడు యూనిట్ పరీక్ష కోసం కింది బహుళైచ్ఛిక ప్రశ్నను తయారుచేశాడు.

ఇది థామస్ ఆల్వా ఎడిసన్ కనుక్కున్నది.

ఎ) గ్రామ్‌ఫోను బి) ఎలక్ట్రిక్ బల్బు సి) టెలిఫోన్ డి) విమానం

పై ప్రశ్నలోని దోషం

1) అన్ని సమాధానాలు సరైనవి 2) రెండు సరైన సమాధానాలు ఉన్నాయి

3) ఇచ్చిన సమాధానాలేవీ సరైనవి కావు 4) ప్రశ్న భాగానికి, ఇచ్చిన ఐచ్ఛికాలకు సంబంధం లేదు

**131.** జ్ఞానం, సామర్థ్యం, అవగాహనను తక్కువ సమయంలో ఎక్కువ పరీక్షించడానికి మీరు ఏ రకమైన ప్రశ్నలను వాడతారు?

1) వ్యాసరూప ప్రశ్నలు 2) లఘు సమాధాన ప్రశ్నలు 3) లక్ష్యాత్మక ప్రశ్నలు 4) ఏదీకాదు

www.eenadupratibha.net

**132.** కిందివాటిలో ఏ జలపాతాన్ని విమానాల ద్వారా చూడగలం?

1) వెనిజులాలోని ఏంజెల్ జలపాతం 2) నయాగరా జలపాతం
3) విక్టోరియా జలపాతం 4) జుగోటో జలపాతం

**133.** భూమి మీద లభించే ప్రతిఫలాన్ని ఏమంటారు?

1) లాభం 2) వడ్డీ 3) వేతనం 4) (అద్దె) బాటకం

**134.** రూ.250లపై $2\frac{1}{2}$ సంవత్సరాలకు 10 శాతం బారువడ్డీ చొప్పున మొత్తం-

1) రూ.312.50 2) రూ.300.00 3) రూ.260.00 4) రూ.320.50

**135.** కార్బోహైడ్రేట్లు (పిండి పదార్థాలు) వేటిని కలిగి ఉంటాయి?

1) కర్బనం, ఉదజని, ఆమ్లజని 2) కర్బనం, గంధకం, ఆమ్లజని
3) కర్బనం, ఫాస్ఫరస్, ఉదజని 4) కర్బనం, గంధకం, ఉదజని

**136.** 0.20 శాతం లో $\frac{1}{5}$వ భాగం =

1) 0.004 2) 0.0004 3) 0.0002 4) 0.04

**137.** మొదటి మనోవిజ్ఞాన ప్రయోగశాలను ఎక్కడ స్థాపించారు?

1) వియన్నా 2) లీప్‌జిగ్ 3) కాలిఫోర్నియా 4) బెర్లిన్

**138.** పెరుగుదల, తరుగుదలకు దోహదపడని అభ్యసన బదలాయింపును ఇలా పిలుస్తారు.

1) ధనాత్మక 2) రుణాత్మక 3) శూన్య 4) పాక్షికంగా రుణాత్మకం

**139.** టి.ఎన్. శేషన్‌తోపాటు భారతదేశ ఎలక్షన్ కమిషనర్లుగా పనిచేస్తున్న ఇద్దరు సభ్యులు?

1) కె.పి.ఎస్.గిల్, కె.పి.కృష్ణమూర్తి
2) జి.వి.జి.కృష్ణమూర్తి, యం.యస్.గిల్
3) కె.జి.కృష్ణమూర్తి, పి.జి.ఎస్.గిల్
4) ఐ.జి.కృష్ణమూర్తి, కె.హెచ్.ఎస్.గిల్

**140.** విద్యార్థుల అభ్యసనలో సామర్థ్యాలు, బలహీనతలను కనుక్కోవడానికి ఉపయోగించే ఉపాధ్యాయుడి నికష

1) సాధన నికష 2) యూనిట్ నికష 3) లోప నిర్ధారణ నికష 4) సహజ సామర్థ్య నికష

**141.** దక్షిణ భారతదేశానికి సంబంధించిన మొదటి భారతదేశ ప్రధానమంత్రి

1) పి.వి. నరసింహారావు 2) నీలం సంజీవరెడ్డి 3) రాజగోపాలచారి 4) వి.వి. గిరి

**142.** ప్రక్షేపిత బోధనోపకరణానికి ఉదాహరణ-

1) చలనచిత్రం 2) చార్టు 3) టి.వి. 4) నల్లబల్ల

**143.** చోళుల పరిపాలన ప్రతిభావంతంగా ఉండటానికి, ప్రసిద్ధి చెందడానికి కారణం-

1) చోళరాజులు గొప్ప కట్టడాలు కట్టించారు
2) చోళుల గ్రామపాలన నేటి మన గ్రామపాలనను పోలి ఉంది
3) చోళులు తమిళ భాషను ప్రోత్సహించారు
4) చోళులు మతం, సంస్కృతిని ప్రోత్సహించారు

**144.** గాయాలు త్వరగా మానడానికి సహాయపడే విటమిన్ ఏది?

1) విటమిన్ 'కె' 2) విటమిన్ 'బి' 3) విటమిన్ 'సి' 4) విటమిన్ 'ఎ'

**145.** 'హోమ్‌రూల్' ఉద్యమాన్ని ప్రారంభించింది...

1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) అనిబిసెంట్ 3) లాలా లజపతిరాయ్ 4) తిలక్



www.eenadupratibha.net

**146.** కింది ప్రవచనాల్లో సరైంది-

1) చతుర్భుజం వర్గం చతుర్భుజాన్ని రెండు సమాన త్రిభుజాలుగా విభజిస్తుంది

2) త్రిభుజంలోని కోణాల మొత్తం రెండు సమాన త్రిభుజాలు విభజించడం

3) అధిక కోణం లంబకోణం కంటే ఎక్కువ

4) రాంబస్ యొక్క కర్ణం రాంబస్‌ను రెండు సమాన త్రిభుజాలుగా విభజిస్తుంది.

**147.** దార్శనికత, సారళ్యత ఉన్న ఆలోచన దేనికి ఉదాహరణ?

1) ప్రజ్ఞ 2) సృజనాత్మకత 3) అమూర్త 4) హేతుకీకరణ శక్తి

**148.** కిందివాటిలో 11తో భాగింపబడిన సంఖ్య ఏది?

1) 5342 2) 5012 3) 45617 4) 14567

**149.** ధనాత్మక శిక్షణా బదలాయింపు దేనిలో సాధ్యపడుతుంది?

1) సాదృశ్యం ఉన్న కృత్యాలు 2) సాదృశ్యం లేని కృత్యాలు

3) ఒక శాబ్దిక కృత్యం, ఒక చలన కృత్యం 4) ఏదీకాదు

**150.** BARC అంటే

1) భారత అణు పరిశోధనా కేంద్రం 2) బాంబే అణు పరిశోధనా కేంద్రం

3) బ్రిటిష్ అణు పరిశోధనా కేంద్రం 4) బాబా అణు పరిశోధనా కేంద్రం

**151.** సాంఘిక సంబంధాలను గురించి తెలిపేది-

1) సాంఘిక ఉద్గార పద్ధతి 2) సోషియోగ్రామ్

3) హిస్టోగ్రామ్ 4) టైమ్‌లైన్ చార్టు

**152.** పటంలో చూపినట్లు పరికరాన్ని అమర్చి ఉపాధ్యాయుడు ఆక్సిజన్‌ను తయారుచేశాడు. ప్రయోగం ముగిసిన తర్వాత అతడు తీసుకోవాల్సిన జాగ్రత్త



1) సారా దీపాన్ని వెంటనే తొలగించాలి

2) గట్టి గాజు పరీక్షనాళిక నుంచి వాయువాహక నాళాన్ని తొలగించాలి

3) సారా దీపాన్ని, వాయువాహక నాళాన్ని ఒకేసారి తొలగించడం

4) వాయు సంగ్రహణ పాత్రను వెంటనే తొలగించడం

**153.** 1995లో చేసిన 86వ రాజ్యాంగ సవరణ దేనికి సంబంధించింది?

1) ఎస్సీ, ఎస్టీల పదోన్నతికి సంబంధించిన రిజర్వేషన్

2) హిందీలో రాసిన రాజ్యాంగాన్ని ఆమోదించడం

3) ఓటింగ్ వయసును 21 నుంచి 18కి తగ్గించడం

4) ఏదీకాదు

**154.** గాంధీ ఏ సంవత్సరంలో సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభించాడు?

1) 1919 2) 1920 3) 1935 4) 1924

www.eenadupratibha.net

**155.** $2\Pi r$ ను బోధించడానికి అనువైన బోధనా పద్ధతి

1) ఆగమన పద్ధతి　2) సంశ్లేషణ పద్ధతి　3) విశ్లేషణ పద్ధతి　4) అన్వేషణ పద్ధతి

**156.** పటంలో సూచించిన పుష్ప భాగం



1) అండాశయం　2) కేసరం

3) రక్షక పత్రావళి　4) ఆకర్షక పత్రావళి

**157.** 10, 20, 15ల చతురస్రానుపాతం

1) 30　2) 40　3) 35　4) 25

**158.** $2^x = 256$ అయితే $2^{x-3}$ విలువ

1) 32　2) 128　3) 64　4) 40

**159.** ఏ దశలో అనుకరణ ద్వారా అభ్యసనం జరుగుతుంది?

1) నవజాత శిశువు దశ　2) నవజాత శిశుదశ, బాల్య దశ

3) కౌమార దశ　4) వయోజన దశ

**160.** నిబంధనంపై పావ్‌లోవ్ జరిపిన అధ్యయనాన్ని దేనికింద జతచేయవచ్చు?

1) కార్యసాధన　2) శాస్త్రీయ నిబంధనం　3) పరిహార నిబంధనం　4) పరికరాత్మక నిబంధనం

**161.** సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ శిక్షణలో మీకు రెండు లేదా అంతకంటే ఎక్కువ పాఠ్య విషయాలు బోధించడానికి శిక్షణ ఎందుకు ఇస్తారు?

1) అన్ని పాఠ్య విషయాలు బోధించడానికి వీలుగా

2) మీరు రెండు లేదా అంతకంటే ఎక్కువ పాఠ్యాంశాలను బోధించాల్సి రావడం వల్ల

3) మీరు అన్ని స్కూల్ పాఠ్య విషయాలను బోధించాల్సిన అవసరం ఉండటం

4) బహుళ తరగతి బోధన, బహుళ తరగతి పాఠ్య ప్రణాళికకు అనుగుణంగా బోధనలో శిక్షణ ఇవ్వడం

**162.** "నోబెల్ ప్రైజ్" అందుకున్న ప్రథమ భారతీయుడు?

1) సి.వి.రామన్　2) రవీంద్రనాథ్ ఠాగూర్　3) ఖయ్యూం　4) చంద్రశేఖర్

**163.** బహుళైచ్ఛిక ప్రశ్నల లక్షణం

1) విద్యార్థి విషయాలను జ్ఞప్తికి తెచ్చుకుంటున్నాడో లేదో పరీక్షించడం

2) విద్యార్థి కౌశలాన్ని పరీక్షించడం

3) విద్యార్థి అవగాహన చేసుకున్నాడో లేదో పరీక్షించడం

4) విద్యార్థి చెప్పే నైపుణ్యాన్ని పరీక్షించడం

**164.** ఒక వస్తువు ధర పెరిగినప్పుడు

1) సప్లయ్ తగ్గుతుంది　2) సప్లయ్ నిలకడగా ఉంటుంది

3) సప్లయ్ పెరుగుతుంది　4) పైవేవీకావు

**165.** సమాంతర చతుర్భుజంలో పక్క భుజాలు సమానమైతే ఆ పటం

1) చతురస్రం　2) దీర్ఘచతురస్రం　3) ట్రెపీజియం　4) రాంబస్

**166.** పొగాకులో ఉండే పదార్థం

1) క్వినైన్　2) సర్పెంటైన్　3) ఎలాజారిన్　4) నికోటిన్

**167.** $\frac{1}{2}, \frac{1}{12}, \frac{1}{6}, \frac{1}{3}$ భిన్నాలను ఆరోహణ క్రమంలో రాయండి.

1) $\frac{1}{12}, \frac{1}{6}, \frac{1}{3}, \frac{1}{2}$　2) $\frac{1}{2}, \frac{1}{12}, \frac{1}{6}, \frac{1}{3}$　3) $\frac{1}{2}, \frac{1}{3}, \frac{1}{6}, \frac{1}{12}$　4) $\frac{1}{6}, \frac{1}{12}, \frac{1}{2}, \frac{1}{3}$

www.eenadupratibha.net

**168.** "మానసిక వయసు" అనే భావనను రూపొందించినవారు

1) వెష్లర్ 2) బినే 3) స్పియర్‌మన్ 4) పావ్‌లోవ్

**169.** ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రా, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల్లోని జిల్లాల సంఖ్య వరుసగా...

1) 4, 9, 10 2) 10, 4, 9 3) 9, 10, 4 4) 9, 4, 10

**170.** మూర్తిమత్వం స్వభావాన్ని ఎలా నిర్వచించవచ్చు?

1) ఉద్వేగాత్మక 2) ప్రేరణాత్మక 3) వైఖరులు 4) మానసిక. శారీరక

## జవాబులు

1-1; 2-2; 3-2; 4-2; 5-4; 6-2; 7-3; 8-4; 9-1; 10-2; 11-3; 12-1; 13-3; 14-4; 15-1; 16-2; 17-2; 18-4; 19-3; 20-1; 21-2; 22-1; 23-3; 24-2; 25-2; 26-4; 27-2; 28-2; 29-2; 30-4; 31-2; 32-2; 33-3; 34-3; 35-1; 36-3; 37-1; 38-1; 39-4; 40-2; 41-3; 42-1; 43-2; 44-1; 45-3; 46-1; 47-1; 48-3; 49-2; 50-2; 51-1; 52-2; 53-4; 54-4; 55-1; 56-1; 57-3; 58-4; 59-2; 60-1; 61-3; 62-2; 63-3; 64-2; 65-1; 66-3; 67-4; 68-2; 69-3; 70-2; 71-2; 72-2; 73-3; 74-4; 75-1; 76-4; 77-1; 78-2; 79-2; 80-1; 81-4; 82-2; 83-3; 84-2; 85-1; 86-1; 87-3; 88-1; 89-4; 90-3; 91-1; 92-3; 93-1; 94-1; 95-3; 96-3; 97-1; 98-4; 99-3; 100-3; 101-4; 102-1; 103-3; 104-3; 105-2; 106-1; 107-1; 108-3; 109-1; 110-1; 111-2; 112-3; 113-4; 114-3; 115-4; 116-3; 117-1; 118-2; 119-4; 120-4; 121-1; 122-2; 123-3; 124-3; 125-1; 126-1; 127-1; 128-1; 129-2; 130-2; 131-3; 132-1; 133-4; 134-1; 135-1; 136-2; 137-2; 138-3; 139-2; 140-3; 141-1; 142-1; 143-2; 144-3; 145-2; 146-1; 147-3; 148-3; 149-1; 150-4; 151-4; 152-1; 153-1; 154-2; 155-1; 156-2; 157-1; 158-1; 159-2; 160-2; 161-4; 162-2; 163-1; 164-1; 165-4; 166-4; 167-1; 168-2; 169-4; 170-4.

www.eenadupratibha.net
www.eenadupratibha.net